



ఒకమంచి గ్రంథాన్ని చదివిన తర్వాత, అందులోని కథావస్తువులోగాని, సంఘటనలలోగాని నా సరికత ఎంత వరకుందికి జీవితంలో అలాంటి వాటికి అవకాశముంటుందా? అని ఆలోచించడం అరుంధతికి సహజంగా అబ్బిన అలవాటు. ఒక్కొక్కసారి, నా సరికతనుగురించి తర్కించుకోవడం మొదలెట్టి సూర్యోదయం వరకూ గడిపిన రాత్రులనేకం. అయితే, అరుంధతికి అటువంటి జీవితపు లోతుపాతులనుగురించిన తార్కిక చింతన కలగడానికి కారణ మేమిటి? ఇంకా ఇరవై వసంతాలు నిండని అరుంధతి కన్యాసహజమైనకోరికలపట్ల ఆరాటపడక, జీవితంలో ఎప్పుడో ఆలోచించవలసిన విషయాలను ఆలోచించడం అప్రస్తుతమనిపిస్తుంది. కాని, అరుంధతి యితరుల సలహాలనుగాని, అభిప్రాయాలనుగాని తన ప్రవర్తనకు అన్వయించటానికి ప్రయత్నించదు. అసలు, అరుంధతి జీవితంలో వున్న ప్రత్యేకతే అదని ఆమె తండ్రి దయానందరావుగారు చాలసార్లు నాతో చెప్పారు.

దయానందరావుగారు ప్రభుత్వోద్యోగిగా మరో ఐదేళ్ళ జీవితం మటుకు బాకీపడి వున్నారు. మేమూ వారు ప్రక్కప్రక్కన లేకపోయినా, ఊరు చిన్నది కావడంలో పదేళ్ళనుంచీ ఆయనకూ, మా నాన్నగారికీ స్నేహం పెంపొందుతూ వచ్చింది. దయానందరావుగారికి భార్య, ఒక ఆడబిడ్డ వున్నారు. మా నాన్నకు నేనొక్కడినే సుపుత్రుణ్ణి. అమ్మ ఆరోగ్యంగా నేవుంది. నేనూ అరుంధతి స్కూలుఫైనల్ వరకూ ఒకే స్కూల్లో, ఒకేక్లాసులో వుంటూ చదువుకున్నాం. కాని దయానందరావుగారి కూతురు అరుంధతితో నేనెప్పుడూ మాట్లాడవలసిరాలేదు. సాంబశివరావుగారి ఏకైక పుత్రుడనైన నాతో మాట్లాడవలసిన ఆవశ్యకత అరుంధతికీ లేకపోయింది. ఇంకో తమాషా ఏమిటంటే, వాళ్ళింటికివెళ్ళి, ఎన్నోసార్లు వాళ్ళమ్మతో సోదిచెప్పివస్తుండే వాడిని, అరుంధతి అక్కడే వుండేది! అరుంధతికూడా మా అమ్మతో పిచ్చాపాటీ మాట్లాడుతుంటే నే నాయాల, యీ మూలాంతారట్లాడుతూంటే వాడిని.

విదారుసంవత్సరాలు కలిసి విద్యాభ్యాసం చేసిన యువతీ, యువకులం, ఆ యింటికి యీ యింటికి గచ్చకాయలా తిరుగుతూ ఇచ్చకాలు చెప్పుకొన్న స్నేహితుల బిడ్డలం, ఒక్కనాడు నోరుత్తి తియ్యగా, పోనీ పుల్లగానైనా మాట్లాడుకోవటానికి వీలు చిక్కలేదంటే, వీలుకల్పించుకోలేదంటే వాస్తవికత కుంటుబడినట్లే అనిపిస్తుంది. అదే ఎవరో ఏదో కథగా వ్రాస్తే పాఠకలోకం చదివి, "పిచ్చికథ" అని అవతల పారేసి, కొంచెంసేపు ఆలోచనలో మునిగిపోతారు.

దయానందరావుగారి పుత్రికారత్నం స్కూలుఫైనలు ప్యాసయింది. పదహారేండ్ల ప్రాయంలో, అందానికందం, విద్యాబుద్ధులు అన్నీ వున్నాయి. సాంబశివరావుగారి సుపుత్రుడు చిరంజీవి సుబ్బారావు స్కూలుఫైనలు అదేసంవత్సరంలో పద్దెనిమిదేళ్ళప్రాయంలో ప్యాసయినాడు. అందానికందం వుంది. కాని ఎందుకూ కొర



# తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచేయక మానకుండా యీ వ్యాధి. తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆపన్నుల చేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమను యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, మూత్ర మాంద్యము, కొద్దిగా నమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. ఈ లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు, నోరు యెండుట, దురదలు, కాళ్ళలో నరముల లాకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు మొన్నో సంభవింపవచ్చును.

"వీనస్ చారామ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళము నుండి రక్షింపబడిరి, "వీనస్ చారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్రాకృతిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు సగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో వుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థముల తినకొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

VenusResearch Laboratory (A. P.W)
P. O Box No. 587, Calcutta.



## FREE

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకుగాను, రాజవైద్యుల సలహాలు ఉచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact:
MADAN MANJARI PHARMACY
JAMNAGAR (SAURASHTRA).
బొంబాయి ఏజెంటు:
Honesty. Tea Depot, opp. Plaza cinema Dadar. Bombay.


గాని స్కూలు ఫైనల్ నాటి విద్యాప్రమాణంలో ఎంత?

ఆనాటి పరిస్థితులలో మా నాన్న నన్ను ఉద్యోగానికి పురిగొల్పక పోయివుంటే, నేనీ కథ వ్రాయవలసిన అవసరం లేకపోయేది!

అయితే నేను బాధపడింది ఒక్కందుకు! అంతవరకూ దయానందరావుగారు కూడ పెట్టింది బండిచక్రమే అయినా, రిటైర్ అయ్యేలోగా అరుంధతిని గ్రాడ్యుయేట్ చేసి తీరాలనే సంకల్పంతో వున్నారు. అందువల్ల అరుంధతిని కాలేజీ చదువుకు పంపించారు. అరుంధతి పై చదువుకు పోతున్నదనే బాధకంటే, ఆ అదృష్టం నాకు లేకపోయెనే అని మనః క్లేశం కలిగింది. అనవసరంగా మనసు చెడగొట్టుకుంటున్నానేమో అనిపించింది. అయినా, పరిస్థితులు తేటతెల్లంగా కనిపిస్తున్నప్పుడు విచారించి ప్రయోజనమేముంది? మా నాన్న మా నాభిమానాలను చంపుకోకుండా ఎంతో కొంత సంపాదిస్తూ, అంతవరకూ మర్యాదకు భంగం లేక సంసారాన్ని యీదుతూ వచ్చాడు. స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాక, ఆ బాధ్యతను నేను స్వీకరించకపోతే, సంసారం గడవదు. అందుకని, నా చదువునుగురించి ఎక్కువగా ఆలోచించలేదు. వెంటనే ఒక బేంక్‌లో గుమాస్తాగా చేరాను. అంటే, జీవితాన్ని బాధ్యతల బోనులో బంధించానన్న మాట.

అరుంధతి గుంటూరుకు ప్రయాణమై పోయే రోజున కాబోలు, మా అమ్మకు చెప్పి పోదామని వచ్చింది. వచ్చేసరికి వరండాలోనే వాలుకుర్చీలో పడుకుని 'కళాపూర్ణోదయం' నాండీటైల్ పుస్తకం మరోసారి చదువుతున్నాను. చదువుతున్నవాడల్లా ఛటుక్కున లేచి నిల్చున్నాను.

నేను నిల్చోవడంవల్ల ఒక్క క్షణం ఆగినా, వెంటనే తలవొంచుకుని లోపలికెళ్ళింది అరుంధతి. నాకేమీ తోచకపోయినా, అరుంధతి నాకు దూరమైపోతున్నదన్న భావనతో మనస్సు ఒక్కసారి కలవరపడింది. ఎందుకు నాకీ బాధ? అని నన్ను నేను ప్రశ్నించుకోవలసిన అవసరం ఏర్పడినందుకు సిగ్గుపడ్డాను.

"ఆడపిల్లవయినా అదృష్టవంతురాలివి అరుంధతీ! ఈ కాలంలో మగవాడికైనా, ఆడదానికైనా విద్యవల్ల ప్రయోజనంవుంది తల్లీ! బుద్ధిగా చదువుకుని పైకిరావాలని ఆశీర్వదిస్తున్నానమ్మా!" అంటోంది అమ్మ లోపలినుంచి.

అరుంధతి ఏం మాట్లాడుతుందో విందామనే కుతూహలం రేగింది నాలో. పుస్తకం మూసేసి, లేచి కూర్చున్నాను.

"అప్పుడే చదువు చాలించారేం అత్తయ్యగారూ?" అంది అరుంధతి.

'అవునమ్మా! పరిస్థితి అటువంటిది! మీ మామయ్య ఇక సంపాదించి, చదువు చెప్పించలేరు. ఇంతకాలం మర్యాదగా గడిపాం. ఇక అమర్యాదను నిలబెట్టుకోగలగడమే మాక్కావలసింది. అందుకు, సుబ్బారావు ఉద్యోగం చేయక తప్పదు.''

అమ్మ కంఠంగూడ గద్గదికమైపోతూంది.

"పోనీలే అత్తయ్యా, లక్షణంగా ఉద్యోగంలో చేరాడు. జీతంగూడ బాగానే వుంటుందనుకుంటా! చిన్నతనంలోనే జీవితానుభవం పొందితే, ఈ భవిష్యత్తు సుఖంగా వుంటుంది. నేను చదివి మాత్రం బావుకో బోయేదేముంది?'' అన్నది అరుంధతి. తేలిగ్గా అనాలని ప్రయత్నించి విఫలురాలైనట్లు అరుంధతి మాటల్లోని వొడుదుడుకులే స్పష్టం చేశాయి. అయితే, నేను చదువుమానేయటం అరుంధతికికూడ కష్టంగా వుందన్నమాట. పైచదువుకు పోతున్నదనే సంతోషం ఆమెలో ఎక్కువగా లేదని గ్రహించాను. కాని, నా గ్రహణశక్తిమీద నాకు విశ్వాసం లేదు.

"వస్తానత్తయ్యా!" అని చెప్పి, బయటికొచ్చింది అరుంధతి. నేను మళ్ళీ లేచి నిల్చున్నాను.

"సాయంత్రం బండికి గుంటూరు వెళ్తున్నాను.''

ఒక సంబోధనా లేదు ఏమీ లేదు. గోడలకు చెప్పినట్లు చెప్పింది. నేను మాట్లాడాలి. మాట్లాడితే జీవితంలో మొదటిసారి. మొదటిసారి మాట్లాడేటప్పుడు, వాతావరణం అంత విచారకరంగా కుదిరినందుకు విచారమేసింది. కాని, ఏదో మాట్లాడక తప్పదు.

''అరుంధతీ!''

అరుంధతి నా ముఖంలోకి చూచింది.

ఇక నేనేం మాట్లాడాలి?

''ఉద్యోగం బాగానే వుందికదూ!''

తిరిగి అరుంధతే ప్రశ్నించింది. నాకు ఆశ్చర్యం కలిగింది! ఎన్నడూ నోరారా మాట్లాడి ఎరుగని అరుంధతి, ఇంత చనువుగా మాట్లాడ్డం ఒకరకమైన ఆనందం కలిగించినా, నానోరు విడనమ్మా అని చిరాకుపడ్డాను. అయినా ప్రయత్నించి.

"బాగానే వుంది అరుంధతీ, కాలేజీకి వెళ్తున్నావుకదూ! శ్రద్ధగా చదువుకోండి......"

"సాయంత్రమే వెళ్తున్నానండీ. నన్ను మరచిపోరుగదా మీరు?" అంది అరుంధతి నవ్వుతూనే.

"నీ ప్రశ్నకు సమాధానంకన్నా, నేనూ అదే ప్రశ్న వేస్తే బాగుంటుందికదూ అరుంధతీ." అని నేనూ నవ్వాను. అరుంధతి మళ్ళీ నవ్వింది.

"వస్తానండీ, మళ్ళీ శెలవల్లో నే రాక!"

మెరుపుతీగలా సాగిపోయింది అరుంధతి! కాని, కాలేజీ విద్యతో మరీ మెరిసిపోతోతున్న అరుంధతిని, హృదయ మందిరంలో పదిలపరచుకున్నంగుణల్ల కలిగే ప్రయోజనం గాని, పదిలపరచుకోవటానికిగల హేతువు గాని ఏమీ లేదనిపించింది నాకు. వెంటనే పుస్తకం తెరిచాను.

* * *

నాలుగేండ్లు గడిచిపోయినయ్. ప్రతి శెలవుకూ అరుంధతి వచ్చిపోతూ వుండేది. తీరిక సమయాల్లో అరుంధతీ నేను లోకాభిరామాయణం మాట్లాడుకునేవాళ్ళంగాని, అవివాహ జీవితగమనంగురించి నేను గాని ప్రస్తుతం ఆవరించిన నా జీవితాన్ని గురించి అరుంధతి గాని ఎప్పుడు ప్రస్తావించుకోలేదు. ఒకరి మనస్సులోని విషయాలను మరొకరం తెలుసుకోవాలనే వుత్కంఠ అసలు లేదని చెప్పలేను కాని, అరుంధతిమాత్రం అల్లాంటి అవకాశం తను తీసుకోనూ లేదు, నాకూ యివ్వనూ లేదు. అయితే యీ నాలుగేండ్ల అనంతరం నేను గ్రహించగలిగింది ఒక్కటి: ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగానైనా నా జీవిత చర్యలను, నాలో కలిగిన పరిణామాలను అరుంధతి గమనిస్తూనే వుంది. ఆ గమనింపు నాలో కనబడకపోవడం, అరుంధతికి యిసుమంత విచారం కలిగించినా, ముఖతః ఎప్పుడూ చెప్పలేదు.

బి. ఏ. పూర్తిచేసి వచ్చింది శెలవలకు. ఏప్రిల్ నెల మధ్యకాలం. పగలంతా ఎండ దెబ్బతో శరీరాలు కమిలిపోయినా, సాయంత్రానికి బాగా చల్లబడ్డది. నేను వరండాలో ఆరామకుర్చీలో కూర్చుని యిటీవల వెలువడిన "మమత" చదువుతున్నాను. చల్లగా వీస్తూంది గాలి; గాలిలో తేలివస్తున్న సన్నజాజుల పరిమళం గ్రంథపఠనానికి మరీ వుత్సాహాన్ని కల్పిస్తున్నది.

"నమస్కారమండీ..." అన్నది చిన్నని గొంతుక. పుస్తకం ప్రక్కకు తీశాను.

"ఎప్పుడు వచ్చితివి అరుంధతీ!" అన్నాను కొత్త సొగదీస్తూ అరుంధతి. బి. ఏ. ముద్దేశించి.

'ఇక్కడికయితే యిప్పుడే వచ్చాను. వేళకాని వేళలో ఏమిటా చదువు?"

"మమత!"


"ఎవరిదది?"

కొంటెగా చూచింది,


ఇక నేను జాగ్రత్త వహించడం మంచిదనిపించి "ఈ పుస్తకం పేరులే!" అన్నాను, లేచి యింట్లోకివెళ్ళి మరో కుర్చీ తెచ్చిస్తూ.

"సుబ్రావ్ గారూ, మీ ఎదురుగా


చీకటిలో మీ సహవాసి




మీ బేటరీ లైటు
నమ్మకముగా వెలుగుటకు ఎల్లప్పుడూ
ఎస్ట్రెలా బేటరీ వుపయోగించండి
అది చాలాకాలము వరకు ఎక్కువ
ప్రకాశవంతమైన వెలుగునిచ్చును.




ఎస్ట్రెలా బేటరీస్ లిమిటెడ్
బొంబాయి - మద్రాసు - ఢిల్లీ - కలకత్తా - కాన్పూరు




"My Coffee is my CHOICE"

¼, ½, 1 పౌను ప్యాకెట్లలో లభించును. మరియు రూ.20. రూ.7. రూ. 3 & రూ. 1 గాలిచొరని డబ్బాలలో లభ్యమగుచున్నవి. ప్రాతినిధ్యము లేని ప్రదేశములలో ఏజన్సీలు కావలెను.



my Coffee



వివరములకు:
మై కాఫీ కంపెనీ,
నెం 84. నైదెన్‌హామ్స్ రోడ్, వేపేరి, మద్రాసు-7
స్టాకిస్టులు : కృష్ణ & సన్సు కర్నూలు

# ★ వాస్తవికత ★

కూర్చోవటానికి రాలేదు, మీరు నాతో వస్తారేమోనని..."

అంది నవ్వుతూ, సుబ్రావ్ అనగానే నా గుండె జలుమంది. ఆమెతో వెళ్ళితే "సుబ్రావ్" చచ్చిపోతాడు. ఏదో మూడిందిలే అనుకుంటే ఎలా? అరుంధతివెంట యాంత్రికంగా నడిచాను.

మొదటినుంచి పార్కుకు పోవటం నాకు లేని అలవాట్లలో ఒకటి! నాకు అలవాటు లేదనో, లేక తనకూ లేదో, మెల్లగా పూగు దాటించి పొలంగట్లు పట్టించింది అరుంధతి. బహుశః పెట్టదలసిన చీవాట్లు మంచి మూటుగా, భారీ ఎత్తున వుండి వుంటాయనుకున్నా. అయినా, అరుంధతికి జవాబు లివ్వలేనంత అసమర్థుణ్ణి కాదనే నమ్మకం నాకుంది.

ఓ చేనుగట్టున మధ్యన గజం దూరమునుంచి కూర్చున్నాం. సంభాషణ ఆరంభించాల్సినంతటు ఆవిడదే గనుక, నేను వూరుకున్నా.

"కవికుమారా?" అంది నాందిగా నాటకఫక్కీల్లో.

"అరుంధతీ! ఏమిటా సంబోధన!" అన్నాను అప్పుడే ఆవరిస్తున్న విచారాన్ని కప్పిపుచ్చుకుంటూ.

"మరేమని పిలవమంటావు? "కవివర్యా, కవిరాజా, కవిసమ్రాట్ విజయీభవ!" అని కైవారం చేయమంటారా?" అంది అదే ధోరణిలో.

అంతవరకూ అరుంధతి పట్లలేని దురభిప్రాయం నాలో అంకురించింది. దానికి తోడు కొద్దిపాటి ఆవేశమూ జోడయింది.

"అరుంధతీ, నీ హేళనతో నా హృదయం యిప్పటికే బరువెక్కిపోయింది. అయినా, నా కృషిని విమర్శించటానికి నీకేమీ అగత్యం లేదనుకుంటా!"

అని, ఛటుక్కుని లేచాను. కాని నేనెందుకు ఆవేశపడ్డాననే ఆలోచన రానే వచ్చింది. కాలు సాగలేదు. కూర్చో బుద్ధికాలేదు.

"కూర్చోండి కవీ!" అన్నది అరుంధతి గట్టిగా నవ్వుతూ.

"నన్నెందుకు చంపుతావు, సుబ్బారావు అని పిలవరాదూ!" అని ప్రాధేయపడుతూనే కూర్చున్నాను.

అరుంధతి ముఖం గంభీరమైపోయింది. అరె! అంత నవ్వు ఒక్క క్షణంలో ఏమైనట్లు?

"నా సంతోషం నీకు బాధను కలిగించింది కదూ!"

నేను మౌనంగా ఉన్నాను.

"అయితే, మీ బాధ నాకు ఆనందదాయకం కాదు..."

చచ్చాన్రా దేవుడా, అరుంధతి మాట్లాడేది తెలుగేనా అనిపించింది.

"నన్ను క్షమించు అరుంధతీ!" అన్నాను యింకేం అనలేక.

"సరేలే!" అంది గబుక్కున.

నేనూ నవ్వాను!

అరుంధతి నవ్వింది.

మా యిద్దరి నవ్వులమధ్య, సంభాషణ మంచి రసకందాయంలో నడచింది.

"చాల కావ్యాలు చదివావుకదూ!"

"ఔను అరుంధతీ!"

"అంతా ప్రాచీన వాఙ్మయమేనా లేక..."

"నేడు పుష్కలంగా వెలువడుతున్న డిటెక్టివ్ సాహిత్యంవరకూ చదివాను..."

"అయితే, ఒక పద్యకావ్యం వ్రాయలేకపోయావా?"

"చాలమంచి ప్రశ్నే వేశావు అరుంధతీ! దీన్నిబట్టిచూస్తే నీవూ బాగానే గ్రంథపరనం చేసినట్లున్నావ్ –" అన్నాను.

"ఏదో చదివాలే కాలక్షేపానికి! నా ప్రశ్నకు జవాబుచెప్పవేం?..." అంది రెట్టిస్తూ.

"నాకు కొన్ని ఆశయాలున్నాయి అరుంధతీ! మరికొన్ని అభిప్రాయాలున్నాయి. వాటిని ప్రకటించాలనే వుద్దేశ్యంకన్నా, వాటివల్ల సమాజం లాభం పొందాలనే లక్ష్యం గాఢమైంది. అయితే నాకై నేను ప్రకటించుకోవడం ద్వారా, సాహిత్య ప్రయోజనం తగ్గిపోతుంది. అందుకని పాత్రలు కావాల్సివచ్చాయి."

"కావ్యంలో పాత్రలుండవా? ఒక్కొక్క కావ్యనాయికని, నాయకుని ఎంత వుదాత్తంగా చిత్రించారు కవులు! వాళ్ళ ద్వారా ఎన్ని సందేశాలను ప్రజలకందించలేదు..."

"కాని, నేను కోరుకునే పాత్రలు; కావ్యాలలో యిముడవు అరుంధతీ! లేక యిమడ్చలేకపోవటం నాచేతకాని తనమని నీవన్నా సిగ్గుపడను. మరోకమాట, నా పాత్రలు కావ్యానికి న్యాయం చేకూర్చలేవు కూడా...!"

"అందుకని కథలు రాస్తున్నానన్న మాట!"

"అందుకోసమంటే? విపులంగా అడిగితే చెప్తాను..." అన్నాను ఎందుకోసం ఆ ప్రశ్న అడిగిందోనన్న సంశయంతో.

"నీ ఆశయాలను పదిమందికి చెప్పటానికి నీ అభిప్రాయాలతో అమాయకులను పాడుచేయటానికి కథలు వ్రాస్తున్నావు! అంతేనా?"

అరుంధతి దెబ్బతిన్న మొహంపెట్టి అడగటం నా కెంతో ఆశ్చర్యం వేసింది. అయినా సమాధానం చెప్పాలి.

"పొరబడ్డావు అరుంధతీ! కథారచనకూడ సాహిత్య ప్రక్రియలలో ఒకటని మరిచిపోతున్నావు. సాహిత్య ప్రయోజన మేమిటో బహుశః నీవంటి పాఠకులకు కరతలామలకం అనుకుంటాను. సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన కథారచనలో నేను కృషిచేస్తున్నాను. దాన్ని ఒకకళగా ఆరాధిస్తున్నాను. అందుకు నా ఆశయాలు, అభిప్రాయాలు వుపకరిస్తున్నాయి! అంతే!"

చెప్పదలచుకున్నదేమో, సాధ్యమైనంత క్లుప్తంగా విపులంగా చెప్పగలిగాననే ధీమాతో పచ్చని పైరువంక చూస్తు, అసలటు చూడకుండానే కూర్చున్నాను.

అరుంధతి కొంసేపు ఏమీ మాట్లాడలేదు. నేనూ అంతే! ఏమిటి యీ నిశ్శబ్దం అని ప్రక్కకు తిరిగాను. అరుంధతి లేదు. కనుచూపు మేరవరకూ కనిపించలేదు.

"అయితే సుబ్రావ్ జీ..." అంటూ అటు ప్రక్క కొచ్చి కూర్చున్న అరుంధతి బాగా ఆలోచించిన ముఖంపెట్టి

"నీవు ఏదోఒక చవకబారు కథావస్తువును తీసుకుని నీప్రియురాలి నవ్వునుగురించో, సముద్రతీరపు చల్లగాలిని గురించో పది పేజీలు గీకిపారేస్తే, ఆకథవల్ల ప్రయోజనమేమిటి నాముఖం"

"వస్తువు బాగాలేకపోతే కథ బాగలేదంటారు. బాగరాయలేకపోవడమని ఎవరూ అనరుకదా అరుంధతిదేవి! కథరాయటానికి

---

జడ్జి: ఈ సారికూడా నీవు దొంగతనము చేయడానికి కారణం?

దొంగ: బియ్యం ధర పెరిగిపోయింది బాబూ!

జడ్జి: అయితే దొంగతనమా!

దొంగ: మీరు శిక్ష విధిస్తే జైల్లో వేళకు భోజనము పెడతారని.

కె. యస్. ప్రకాశరావు.

విశాఖపట్నం.

---

## యువతులనుగురించి

పురుషుని శేషభాగస్వామి యువతి అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత విజ్ఞాన విషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కని విని ఎరుగని అనేక రహస్యాల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి వెల రూ. 3-50 పోస్టు ఖర్చులు ఉచితం మూర్తి అండు వినాయకం, 88, పీటర్సు రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసినచో పోస్టుద్వారా పుస్తకము పంపబడును.

RATNAMS 'N'-OIL.

అంగవరములు బలహీనత చెంది, చిన్నదనమో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం|| ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904) మలక్ పేటబిల్డింగ్స్, ఆజంపూరారూట్ వద్ద, హైద్రాబాద్ (దక్కన్) 2 A.P.

పెరీరా వారి

షీమార్

కుటుంబానికంతా ఉపయోగపడు దగ్గు నివారిణి

అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి

విల్ ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.

మద్రాసు-7

5276

## డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeo-opathic College.
(AWM) Jullundur City.

# ★ వాస్తవికత ★

…కల్పం వుండాలి. కథనడవటానికి వస్తువుండాలి ఏమంటావ్?"

"అయితే కథలు నిష్ప్రయోజనాలు కావంటావ్?"

"అంటానేమిటి? ఇందాకటినుంచి నెత్తి కొట్టుకుని చెబుతుంటేను... కాని. అరుంధతీ నాతో యింత తర్కించటానికి కారణం?"

"మిస్టర్ సుబ్రావ్."

అంది నవ్వుతూ.

ఇంతకీ పత్రికల్లో సుబ్బారావుకు బదులు "సుబ్రావ్..." అని పడటం వచ్చింది. కాలేజీ జీవితంలో ప్రవేశించిన అరుంధతి తన దినచర్యలో కొంతభాగాన్ని సాహిత్య పరం చేసిందని తర్వాత విన్నాను. సాహిత్య సభల్లో పాల్గొనడం ఉద్గ్రంథాలు పఠించడం. ఆధునికం అనుకోబడుతున్న ఉత్తమ నవలలు, కథలు చదివి విమర్శనా పూర్వకమైన అభిప్రాయాలను డైరీలో వ్రాసుకోవడంవంటి సల్లక్షణాలను అలవర్చుకున్నాననీ, అల్లాంటి కార్యక్రమం తన మనస్సుకెంతో ఆనందాన్ని హాయిని ప్రసాదించేవనీ అరుంధతి స్వయంగా చెప్పింది.

అందుకే నా పనిపట్టావు అనుకుని నవ్వుకున్నాను. ఆసమయంలో నా ఆనందానికి మేరలేకపోయింది. నాతోటి యువతి బి. ఏ. ప్యాసయిందని కాదు. అజన్మసంస్కారానికి తగినట్లు ఉత్తమ నాగరికతను, ఉదాత్తమైన అభిరుచులను ఏర్పరుచుకున్నందుకు! నా జీవితంలో నేనుఏమిటో సాధించానంటోంది అరుంధతి కాని నేను తృప్తిపడలేను. అలాగా ఎన్నిసార్లన్నా నేను తృప్తిపడినట్లు ఆమెకు తోచివుండదు బహుశః!

* * *

ఒకఏడాది యిట్టే దొర్లిపోయింది. అరుంధతి వుద్యోగం చేస్తానంటుంది. వాళ్ళ నాయన పెళ్ళిచేసుకోవక లేనిపోని భారం నీకెందుకంటాడు. ఏమయితేనేం బి. ఏ. ప్యాసయిన అరుంధతి పంతమే నెగ్గింది. ఆడపిల్లల హైస్కూల్లో టీచర్ గా చేరింది. నూటయిరవై రూపాయలదాకా జీతం! ముగ్గురుమనుషులు, ముసలాయన సంపాదిస్తున్నాడు!

అరుంధతి ఉద్యోగంలో చేరాక నాకో రకమైన ఆలోచనలు చెలరేగుతుండేవి. అరుంధతికి తల్లి, తండ్రీవున్నారు బి. ఏ. ప్యాసై 120 సంపాదిస్తుంది. ఆస్తంటూ లేదు. నేనూ ఒక్కణ్ణే! బి. ఏ కాను, కాని నాలుగేండ్ల మంచి వుద్యోగంచేస్తూ, యీనాడు 160 దాకా సంపాదిస్తున్నాను. అమ్మ, నాన్న వున్నారు. జీవితాలు ఎంత విచిత్రమైనవి!

అరుంధతి నాపై మనసారం పెంచుకొని వున్నా, లేక నేను అరుంధతిని నాదానిగా చేసుకోవాలనే సంకల్పంతో ప్రేమానురాగాలను పెంపొందిచుకుంటూ వచ్చినా, చివరకి "బి.ఏ." దారుణంగా మా ప్రేమతంత్రులను తుంచి, హృదయాలను మండించేది. కాని అల్లాంటి పొరపాటు అదృష్టవశాత్తు ఉభయులలో ఎవరివల్లా జరక్కపోవడం సుకృతమని తలచాను. ఒక వేళ జరిగితేఎంత అవాస్తవికత!

అరుంధతి వుద్యోగంలో చేరి ఆరు నెలలు కావచ్చింది. ప్రతిసాయంత్రం అరుంధతి నేను కలిసి కబుర్లు చెప్పుకుంటూ నేవున్నాం. ఎప్పుడూ ఏదో పుస్తకం చదివానని, దాన్ని విమర్శిస్తూ వుండేది. నాకు తోచినట్లు నేనూ సమాధానం చెప్పేవాడిని 'కథలు వ్రాయడం మానేశావేం' అంది ఒకనాడు ఎంతో తీపుగా! ఆవిడ అడిగినందుకైనా కొన్ని అరడజను వ్రాసెయ్యొచ్చన్నంత ఉత్సాహంతో నాకిందా మాటల్లో: ఆవిడ అనే ప్రతిమాటకు కరిగిపోవడం, నేను మరీ దగ్గరయిపోతున్నానేమో అనే సందేహాన్ని నాకు కలిగించింది. స్త్రీ హృదయం కోమలమైంది: సహజంగా జాలిపడే తత్వముంటుంది. ఏ క్షణంలోనైనా అరుంధతి మనస్సు నాయందు లగ్నమైతే, నేను తీరని ద్రోహం చేసిన వాడి నవుతా: అంచేత అరుంధతితో మాట్లాడేప్పుడు జాగ్రత్త పడటం అవసరమనిపించింది. అరుంధతి అంత తీపుగా అడిగినా

"ఆఁ. ఏం కథల్లే పిచ్చి కథలు!" అని వెటకారంగా అన్నాను.

"నిన్ను సుబ్బారావు అనడం నాకేం బాగాలేదుగాని, నాకు కృష్ణుడంటే ఎక్కువ మక్కువ, కృష్ణా అని పిలుస్తాను బాబూ.." అంది అరుంధతి కుర్చీని యింకా నా దగ్గరగా లాక్కుంటూ ఇదెక్కడి పిచ్చిరా భగవంతుడా అనుకుని. సరేలే అన్నాను.

"అత్తయ్య ఏం చేస్తోంది?"

"వంకాయ కూర వండుతూంది."

"కృష్ణా!"

"ఆఁ!"

"నావుద్యోగం భలే హాయిగా వుంది."

"మంచిదేగా!"

"కాని, నాన్న పెళ్ళిచేసుకో మంటున్నాడు."

"ఇంకో హాయి!"

అని గభాలున అనేశానుగానీ, ఆ సమయంలో నానోట ఆ మాట రావడం ఉచితంగా తోచలేదు కంగారుపడ్డాను కాని ఆమె అరుంధతి, విద్యావతి, విమర్శనాజ్ఞానం వుంది."

"అయితే నీవుకూడా నన్ను పెళ్లిచేసుకోమనే సలహా యిస్తున్నావా?"

"ఖచ్చితంగా..."

"అయితే, నీకూ నేను అదే సలహా యిస్తున్నాను..." అంది మూతి బిగించి, అదెట్లో చూస్తూ.

"నీ సలహా తప్పకుండా పాటిస్తాను అరుంధతీ! అయితే నా జీవిత భాగస్వామి ఎవరనేది నిర్ణయం కాలేదు..."

"అందుకే కృష్ణా! నేనూ యిప్పుడే కాదంటున్నాను..." అంది, పండు జాచుకుని అరుంధతి

"అయితే అందాక ఆగటం మంచిదే!"

"కాని నేను ఎన్నుకోవటం జరిగిపోయింది కృష్ణా!"

"ఇక ఆలస్యమెందుకు?"

"అతను నన్ను స్వీకరిస్తాడో లేదో?"

"ఎందుకంత అనుమానం? నిన్ను కాదనటానికి అతడి దగ్గర నీకంటే ఎక్కువ అర్హత లున్నాయా?"

"లేకపోవచ్చు! కాని, అతని దృష్టిలో నేనింతవరకు వున్నానో లేదో..."

"అయితే ఒక పనిచేద్దాం. అతని అడ్రసు నాకిచ్చెయ్! మెల్లగా అతని అభిప్రాయాన్ని రాబట్ట ప్రయత్నిస్తాను. నీవంటి స్నేహితురాలికి యీ మాత్రం మాట సాయం చేయలేననుకున్నావా అరుంధతీ!..."

కలం కాగితం తీసుకొని కాగితంపై అడ్రసు వ్రాసి మడిచి నాకిచ్చేసింది. నేను దాన్నలాగే జేబులో వుంచేసి,

"రేపు వుదయం ఆరుగంటలకే బయల్దేరతాను అరుంధతీ..." అన్నాను.

"అడ్రసు ఒక్కసారి చదువుకోరాదూ! తెలుస్తుందో తెలియదో..."

'ఫర్వాలేదులే రేపు చూసుకుంటాను." అని లోపలికెళ్లాను కాఫీ తీసుకొద్దామని. మళ్ళీ వచ్చేసరికి అరుంధతి లేదు అక్కడ.

*  *  *

మర్నాడు వుదయం కాఫీ త్రాగకుండానే బయల్దేరి వెళ్లాను, అరుంధతి వరించిన యువకుని అన్వేషణార్థం కాదు — అరుంధతి వద్దకే! ఈ లోకంలో ఆత్మద్రోహం చేసుకునే అమాయకులుకూడ వున్నారన్న విషయం, అటువంటి వాళ్ళను కాపాడవలసిన బాధ్యత నాలాంటివాళ్ళ కున్నదనే విషయం మొదటిసారిగా తెలుసుకోగలిగాను. అందుకే నేనంత తొందరగా సాగిపోయాను.

వెళ్ళేసరికి అరుంధతి ఒక్కతే గదిలో కూర్చుని పుస్తకం చదువుకుంటోంది. వాళ్ళ అమ్మ పని చేసుకుంటూ దొడ్లోవుంది కాబోలు నాకు కనిపించలేదు. దయానందరావుగారు ఏ స్నేహితుణ్ణి పరామర్శించటానికో వెళ్లుంటారు.

"రా కృష్ణా!" అని కుర్చీ చూపించింది అరుంధతి.

"యీ మర్యాదలకేంగాని, నా మీద నీకున్న గౌరవానికి చూపవలసిన కృతజ్ఞత యిదేనా అరుంధతీ!" అన్నాను వుసికి పోతూనే.

"నాకు చేతనయిన విధంగా చూపించాను కృష్ణా! స్వీకరించగల మనః స్థయిర్యం వుంటే స్వీకరించు, లేదంటావా ఈ జీవితం...!" అని విషాదంగా అన్నది.

"అరూ! బి. ఎ. ప్యాసయినావ్! మంచి ఉద్యోగంలో ఉన్నావు. నీ ఆశయాలు, అభిరుచులూ నీ సంస్కారానికి ప్రతిబింబాలు! పూలబాటలో సాగిపోవలసిన నీ జీవితాన్ని, చేతులార ముళ్ళకంచెలోకి లాగి, ఆపైన విచారపడితే చేతులు కాలాక ఆకులు పట్టిన సామెతవుతుంది. జీవితంలో ఏదో ఆత్మవంచనను పురస్కరించుకుని సులభంగా నిర్ణయానికి రాకూడదు అరుంధతీ!'

నేను చెప్పిన విధం తీరు అదానో కాదో గాని. నా మాటల్లో దిగమ్రింగుకోవలసిన దుఃఖాన్ని, ఒక్కసారి ఉమ్మరించేసింది అరుంధతి. అంతటితో ఆగక —

'నాకంటే ఏ అర్హతలు నీలో ఎక్కువున్నాయని నీవు కాదంటున్నావు కృష్ణా!" అంది బింకంగా చూస్తూ.

"అరూ...!"

"ఔను కృష్ణా! నేనెంతో నీవూ అంతే! కాకపోతే నీవు రచయితవంటావ్? అంతేనా?"

"అరూ! నన్ను క్షమిస్తానంటే ఒక్క విషయం చెబుతాను. నేను రచయితననే అహంకారం నాకులేదు. ముఖ్యంగా నీవు నన్ను రచయితగా గుర్తించాలనే దురాశతో నిన్ను ఆకర్షించాలనే కోరికతో రచయితను కాలేదు. నీవు వృద్ధిలోకి రావాలని, మంచి విజ్ఞానవంతురాలివై రాణించాలని మనసారా కాంక్షించే నేను, నీకంటె తక్కువ అర్హతలు గలవాడను. అందుకే నీపట్ల నేను జీవిత సంబంధమైన ఆశలను పెంచుకోలేదు. ఇది యథార్థం అరూ!"

పాపం అరుంధతి ఏదో ఆవేశంలో అన్న మాటకు నేనంత దీర్ఘ వివరణ యిచ్చి ఆమె మనస్సును మరీ గాయపరచటం వుచితం కాదనిపించింది. తర్వాత నిజంగానే క్రుంగిపోయింది అరుంధతి.

"కృష్ణా! ఒక్కసారికాదు పదిసార్లు అడుగుతున్నాను, నన్ను క్షమించవూ?"

"అంతగా అడిగితే కాదంటావా?"

"నాలుగేండ్లు చదివి బి. ఎ. ప్యాసయి, నేను సంపాదించిన అర్హతేమిటో నాకర్థం కావటంలేదు, నీవన్నా చెప్పు!"

అన్నది నా కళ్ళలో కళ్ళు పెట్టి.

"అది చాలదూ!" అన్నాను.

"అందుకని, ముక్కు మొహం తెలియని ఎవరో చేసుకుంటే అతడి హృదయం ఏ పాషాణమో అయి, నేను నాలోని నేను నిర్విరామంగా నీరసించిపోతుంటే, యీ బి. ఎ. నాకు సుఖాన్ని ప్రసాదిస్తుందా? చెప్పవేం? కృష్ణా! నీకేం తక్కువని నీవు బాధ పడుతున్నావ్! నీ చదువును నేను ఆమోదించాను! నీ రూపును నా హృదయంలో దాచుకున్నా! నీ వుద్యోగం గౌరవప్రదమైందని ఒప్పుకుంటాను! అన్నిటికన్న నీ హృదయం! నీకన్న నీలోని నీవు నాక్కావాలి! కృష్ణా యింతకంటే ఏం చెప్పను?"

మనసు విప్పించాలని నేను చేసిన వివరణకన్న, నన్ను మెప్పించాలని అరుంధతి చేసిన యత్నం మటుకు హృదయపూర్వకమైంది. యథార్థంలో, అరుంధతివంటి యువతి భార్యగా లభిస్తుందంటే కాదనటం మూర్ఖత్వం కాని నాలాంటివాడు ధటుక్కున ఔననటంకూడా హాస్యాస్పదమే!

"ఆఖరిసారిగా చెబుతున్నాను విను అరూ! మన యిద్దరి వివాహం మన జీవితాల్లో నా స్వమతి లేకుండా చేస్తుందేమో"

"నాకు తెలుసు కృష్ణా! జీవితపు విలువ మారిపోతున్న నాగరికత ప్రపంచంలో మన వివాహంలో వాస్తవికత లేకుండా పోదు. అసలు ఏది వాస్తవికత?"

"అయితే మన యిద్దరికీ యీ వాగ్వాదాలు తప్పవు గాబోలు!"

"ఆ అదృష్టంకోసమేగా ఇంత ఏడిపించింది"

"అరూ!" అని అరుంధతిని దగ్గరికి తీసుకున్నాను,

"కృష్ణా!"

"నిన్ను ఏడిపించానా?"

"ఔను!"

"మరి నేనూ ఏడ్చానుగా!"

"అందుకే మనం యిప్పుడు కలిసి నవ్వుకుందాం."

అరుంధతి మెల్లగా నవ్వింది—
నేనూ నవ్వాను మెల్లగా.
ఇద్దరమూ విడిపోయాం మెల్లగా. ★

శ్రీవత్స వారి
శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
(ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు-30